క్లుప్తంగా

అంతర్గత రహదారుల నిర్మాణానికి సర్వే


స్థల పరిశీలన చేస్తున్న అధికారులు

ఎచ్చెర్ల క్యాంపస్: కొవ్వాడ అణుప్రాజెక్టు నిర్వాసితుల కోసం ధర్మవరంలో కేటాయించిన 200 ఎకరాల స్థలాన్ని తహశీల్దార్ టి.సత్యనారాయణ, రెవెన్యూ అధికారులు, అటవీశాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. ఇక్కడ 60 అడుగుల మేర అంతర్గత రోడ్లు నిర్మించనున్నారు. మరోవైపు అటవీ భూములకు సంబంధించి హద్దులు నిర్ణయించారు. కాలనీ నిర్మాణానికి లేఅవుట్ సిద్ధం చేస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

సమస్యలు పరిష్కరించండి


ఫోన్‌లో అధికారులతో మాట్లాడుతున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్: మండలంలోని పెదపాడులో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అధికారులకు సూచించారు. ఈ మేరకు బుధవారం పెదపాడు సచివాలయం వద్ద అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. మంచినీటి సమస్య ఉందని స్థానిక నాయకులు చెప్పగా వెంటనే తాగడానికి మంచినీటి ట్యాంకర్‌ను ఏర్పాటు చేయాలని డీఈ రామారావుకు సూచించారు. ప్రధాన రోడ్లలో గోతులు ఉన్నందున వెంటనే ప్రతిపాదనలు తయారు చేసి పనులు ప్రారంభించాలని కమిషనర్‌ను కోరారు. శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలను మార్చాలని విద్యుత్ ఏఈ రాంబాబుకు సూచించారు.

బాల్య వివాహాల నియంత్రణకు కమిటీలు


సమావేశంలో మాట్లాడుతున్న ప్రాజెక్టు అధికారి

ఎచ్చెర్ల క్యాంపస్: గ్రామస్థాయిలో బాల్య వివాహాల నియంత్రణకు కమిటీలు నియమించనున్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి పాపినాయుడు తెలిపారు. ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా బాలల రక్షణ కమిటీలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం పటిష్టంగా అమలు కావాలన్నారు. దీనిలో భాగంగా గ్రామ స్థాయిలో సర్పంచ్, కార్యదర్శితో కూడిన కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది లక్ష్మణరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కె.మత్స్యలేశంలో ఎగ్జిబిషన్ ప్రారంభం


ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న అతిథులు

గార: మండలంలోని కె.మత్స్యలేశం పంచాయతీ పరిధిలోని లైట్‌హౌస్ ఎదురుగా ఉన్న గ్రౌండ్‌లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఎంపీపీ గొండు రఘురామ్, పర్యాటకశాఖాధికారి ఎన్.నారాయణరావు బుధవారం ప్రారంభించారు. నెల రోజుల పాటు ఎగ్జిబిషన్ ఉంటుందని, విద్యార్థులు, యువతను ఆకట్టుకునేలా స్టాళ్లు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ పీస గోపి, సర్పంచ్ బి.లలిత, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, అరవల రామకృష్ణ, పాఠశాల చైర్మన్ బి.ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా స్వచ్ఛభారత్


స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న విద్యార్థులు

గార: కె.మత్స్యలేశంలోని బుద్ధా పాఠశాల యువ టూరిజం క్లబ్ విద్యార్థులు బుధవారం స్వచ్ఛభారత్ చేపట్టారు. లైట్‌హౌస్ ఎదురుగా ఉన్న మైదానాన్ని పరిశుభ్రం చేశారు. విద్యార్థులను సర్పంచ్ బి.లలిత అభినందించారు. కార్యక్రమంలో చైర్మన్ బి.ఎర్రన్న, కన్వీనర్ శ్రీకుమార్, పీఈటీ బత్తుల గోవింద తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు


గార: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గొండు రఘురామ్

గార: అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధాంతమని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. బుధవారం తూలుగు సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి పథకాలు పారదర్శకంగా అందించడంలో ప్రభుత్వం విజయవంతమైందన్నారు. కుల, మత, ప్రాంత అన్న బేధం లేకుండా అర్హులందరికీ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వం ఉద్దేశమన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇటువంటి సంక్షేమ ప్రభుత్వం ఏర్పడలేదన్నారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ శ్రేణుల ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సంజీవ రమణయ్య, సర్పంచ్ కొయ్యాన సంధ్యారాణి, మండల పార్టీ కన్వీనర్ పీస గోపి, కొయ్యాన నాగభూషణం, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, అరవల రామకృష్ణ, అంధవరపు బాలకృష్ణమూర్తి, శిమ్మ ధర్మరాజు, ఊట అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.


శ్రీకాకుళం రూరల్: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్: కులం, మతం, జెండా వంటివి చూడకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ సర్కారేనని పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు అన్నారు. కరజాడ గ్రామ సచివాలయం వద్ద బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొరపాటున టీడీపీకి ఓటు వేస్తే మళ్లీ దోపిడీ పాలన తప్పదన్నారు. వైఎస్సార్‌సీపీనే మళ్లీ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.


జి.సిగడాం: టీడీవలసలో జెండా ఎగురవేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

జి.సిగడాం: మండలంలోని టంకాల దిగ్గువలస సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యులు కాయల రమణ, సర్పంచులు టంకాల జగన్మోహిని, విక్రం కోటిబాబులు మాట్లాడుతూ సంక్షేమాభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, ఎంపీటీసీ సభ్యులు గేదెల నారాయణరావు, వైస్ ఎంపీపీలు తోలేటి వెంకటరావు, మీసాల రాంబాబు, నాయకులు టంకాల రామకృష్ణ, సత్యనారాయణ, రాయపురెడ్డి సూర్యనారాయణ, మామిడి బలరాం, సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం జగనన్నకే సాధ్యం


వెల్పురాయిలో సచివాలయ శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: గ్రామ స్వరాజ్య పాలన ఆకాంక్షించి ప్రజలకు అభివృద్ధి ఫలాలు, సంక్షేమ పథకాలు సత్వరమే అందించాలనే దృఢ సంకల్పంతో గ్రామ సచివాలయ వ్యవస్థను సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నెలకొల్పారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని వెల్పురాయి పంచాయతీలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.21.80 లక్షల వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం, రూ.17.50 లక్షలతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాలను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య పాలనకు గ్రామాల్లోని పక్కా ప్రభుత్వ భవనాలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల నియామకం, వారి పనితీరే నిదర్శనమని చెప్పారు. సచివాలయాల్లో రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకున్న క్షణాల్లోనే మంజూరు చేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల పార్టీ అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, మండల ప్రత్యేకాధికారి బీహెచ్ దుర్గారావు, పంచాయతీరాజ్ డీఈ సీతంనాయుడు, జేఈ కూర్మనాథం, మాజీ ఎంపీటీసీ కెల్ల రామకృష్ణ, వెల్పురాయి, దేవరాపల్లి, అర్జునవలస సర్పంచులు బాలి శ్రీనివాసరావు, మీసాల శ్రీనివాసరావు, రామునాయుడు, ఎంపీటీసీ గురాన ప్రసాద్, గ్రామ నాయకులు యలకల అయ్యప్పలనాయుడు, మీసాల రామకృష్ణ, పిన్నింటి చక్రధర్, కెల్ల కృష్ణారావు, తవిటినాయుడు, రమేష్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

కంటైనర్‌లో మంటలు


మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

ఎచ్చెర్ల క్యాంపస్: కేశవరావుపేట పంచాయతీ కింతలి మిల్లు సమీపంలో పాత జాతీయ రహదారిపై పార్కింగ్ చేసి ఉన్న కంటైనర్ నుంచి బుధవారం మంటలు వ్యాపించాయి. స్థానికుల సమాచారం మేరకు శ్రీకాకుళం అగ్నిమాపక శాఖ అధికారి వరప్రసాద్, లీడ్ ఫైర్‌మేన్ షణ్ముఖరావుతో కూడిన బృందం ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. బ్యాటరీ షార్టు సర్క్యూట్ కావడం వల్లే మంటలు వ్యాపించినట్లు గుర్తించారు. రూ.ఏడు లక్షలు వరకు నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. ఈ ఘటనలో లారీ డ్రైవర్, క్లీనర్లకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. కంటైనర్ యజమాని సాహు అగ్నిమాపక సిబ్బందికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

ఇస్కాన్ మందిరంలో గోవర్ధన పూజ


పూజ చేస్తున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: పొన్నాడ బ్రిడ్జి వద్ద హరేకృష్ణ ఇస్కాన్ జగన్నాథ మందిరంలో మంగళవారం రాత్రి గోవర్ధన పూజ నిర్వహించారు. అనంతరం గోవర్ధన పర్వతం విశిష్టతపై లక్ష్మీపతి గౌర దాసు ప్రభు ప్రసంగించారు. 200మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

పాఠశాలకు మైక్‌సెట్ వితరణ


మైక్‌సెట్‌ను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

జి.సిగడాం: పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులతోపాటు గ్రామస్తులు సహకరించి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని డీఆర్‌వలస సర్పంచ్ కుమరాపు శాంతమ్మ, హెచ్‌ఎం ఎం.కూర్మినాయుడు కోరారు. బుధవారం పాఠశాలలో 1992–93 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మైక్‌సెట్‌ను వితరణ చేశారు. కార్యక్రమంలో పీడీలు కొంచాడ బెనర్జీ, బి.రాజ్యలక్ష్మి, కుమరాపు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కుమరాపు లక్ష్మణరావు, బి.కృష్ణంనాయుడు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి అభిషేకాలు


క్షీరాభిషేకం చేస్తున్న అర్చకులు

శ్రీకాకుళం కల్చరల్: బలగలోని అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు దేవరకొండ శంకరనారాయణశర్మ ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక పూజలు, పాలతో అభిషేకాలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనంతరం 300 మంది భక్తులు అయ్యప్ప దీక్షలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డి చిరంజీవులు, దానేటి రాజారావు తదితరులు పాల్గొన్నారు. కాగా, గురువారం నుంచి బలగ అయ్యప్ప స్వామి ఆలయం, పాతశ్రీకాకుళంలోని ధర్మశాస్తా ఆలయం, జీటీ రోడ్డులోని అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

పుస్తక పఠనంతో వ్యక్తిత్వ వికాసం


శ్రీకాకుళం అర్బన్:పుస్తక ప్రదర్శన తిలకిస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ సువ్వారి సువర్ణ


శ్రీకాకుళం న్యూకాలనీ: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ


శ్రీకాకుళం అర్బన్: బలగ గ్రంథాలయంలో పుస్తకప్రదర్శన

శ్రీకాకుళం అర్బన్: పుస్తక పఠనంతోనే విద్యార్థులలో వ్యక్తిత్వ వికాసం వెల్లివిరుస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సువ్వారి సువర్ణ అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బుధవారం 'పుస్తక ప్రదర్శన' నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి, వక్త జంధ్యాల శరత్‌బాబు పుస్తక సమీక్ష చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బి.కుమార్‌రాజు, డిప్యూటీ లైబ్రేరియన్ శంకరరావు, జూనియర్ అసిస్టెంట్ కె.చిరంజీవులు, గ్రేడు–ఐఐఐ గ్రంథ పాలకులు ఎస్.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం న్యూకాలనీ: చదువుతోనే జ్ఞానం లభిస్తుందని శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ విభాగాధిపతి ఎం.ఇందువదన, విశ్రాంత లైబ్రేరియన్ సైన్స్ లెక్చరర్ ఎస్.పాపారావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.హరిత, వైస్ ప్రిన్సిపాల్ ఎం.వి.సత్యనారాయణ, రామారావు, ఎ.సూరిబాబు, పి.నారాయణరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.


ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరంలో గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళి


ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన


గార: గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన


జి.సిగడాం: గ్రంథాలయంలో పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

సొంతింటి కల నెరవేర్చిన సీఎం జగన్


పట్టాలు అందజేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. పెదపాడులోని క్యాంపు కార్యాలయంలో బుధవారం సింగుపురం పంచాయతీకి చెందిన 80 మందికి ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పాలనా పరంగా తీసుకుంటున్న నిర్ణయాలు, సంస్కరణలు ఎన్నో సత్ఫలితాలు ఇస్తున్నాయని చెప్పారు. సంక్షేమ పథకాల అమలు కారణంగా జీవన ప్రమాణాలు పెంపుదల సాధ్యమైందని, దేశంలోనే అత్యున్నత రీతిలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా ఇంటి పట్టాల పంపిణీ చేపట్టామని వివరించారు. ఇందుకు రూ.12 వేల కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నాయకులు మామిడి శ్రీకాంత్, అంబటి శ్రీనువాసరావు, రుప్ప దివ్య, గుండ మోహన్, నక్క శంకర్, తహశీల్దార్ ఎస్.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

బస్సుయాత్ర విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ఎచ్చెర్ల మండలం చిలకపాలెం వద్ద ఈ నెల 27న జరగనున్న సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండలంలోని రావాడ, జె.ఆర్.పురం –1,2, కొండములగాం, వెల్పురాయి, సంచాం, అర్జునవలస గ్రామ సచివాలయాల పరిధిలోని వైఎస్సార్ సీపీ శ్రేణులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారీలకతీతంగా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా అన్ని వర్గాలకు సముచిత పదవులు కేటాయించినట్లు చెప్పారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఒకే వర్గానికి అధిక పదవులు ఇస్తే జగనన్న ప్రభుత్వం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించిందని గుర్తు చేశారు. చేసిన మంచిని బస్సుయాత్ర ద్వారా ప్రజలకు వివరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల పార్టీ అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

శబరిమల, పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

శ్రీకాకుళం అర్బన్: పంచారామ క్షేత్రాలు, శబరిమల దర్శనాలకు వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా శాఖాధికారి విజయకుమార్ బుధవారం తెలిపారు. ఈ నెల 19, 26, డిసెంబరు 3, 10 తేదీల్లో పలాస, టెక్కలి, శ్రీకాకుళం 1, 2 డిపోల నుంచి పంచారామాలకు ప్రత్యేక బస్సులు బయలు దేరుతాయని పేర్కొన్నారు. సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులు అందుబాటులో ఉంచామని చెప్పారు. ప్రత్యేక బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయం (శ్రీకాకుళం–పంచారామాలు) ఉందన్నారు. ప్రతి ఆదివారం సాయంత్రం 4 గంటలకు బయలుదేరి సోమవారం ఐదు పుణ్య క్షేత్రాలను దర్శింపచేసి, మంగళవారం ఉదయం 6 గంటలకు క్షేమంగా తీసుకొస్తామని వివరించారు. పూర్తిగా బస్సు బుక్ చేసుకున్నవారి ఇంటి వద్దకే బస్సు పంపిస్తామని చెప్పారు. అయ్యప్ప భక్తులకు ఏడు రోజులు,11 రోజులయాత్ర సర్వీసులకు కూడా ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు పేర్కొన్నారు.

అయ్యప్పదీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షునిగా శ్రీనివాసరావు


సమావేశంలో ప్రచార సమితి సభ్యులు

రణస్థలం: సనాతన హిందూ సంప్రదాయాలను, కలియుగ ప్రత్యక్ష దైవం అయ్యప్ప స్వామి ప్రచార సమితిని పరిరక్షిస్తూ అయ్యప్ప దీక్షలను ప్రోత్సహించాలని అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు రాజ్‌దేశ్ పాండే అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా రణస్థలం విచ్చేసిన జె.ఆర్.పురం పంచాయతీకి చెందిన ఆధ్యాత్మికవేత్త, సీనియర్ జర్నలిస్టు బలివాడ శ్రీనివాసరావు గురుస్వామిని జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సమితి రాష్ట్ర కార్యదర్శి హరినారాయణ, సభ్యులు డి.వి.ఎస్.మూర్తి, కొన్ని వెంకటరావు, నాజాన కళా వెంకటరావు, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

జాతీయ పోటీల్లోనూ రాణించాలి


పతకాలు సాధించిన క్రీడాకారులతో డీవీఈవో, పీడీలు

శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్ర పోటీల్లో సాధించిన పోరాట స్ఫూర్తితో జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లోనూ పతకాలు సాధించాలని ఇంటర్మీడియెట్ విద్య డీవీఈవో, జిల్లా అండర్–19 స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు కోట ప్రకాశరావు పిలుపునిచ్చారు. బాపట్ల వేదికగా ఈ నెల 11 నుంచి 13 వరకు జరిగిన రాష్ట్ర అండర్–19 బాలబాలికల సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో రన్నరప్‌గా నిలిచిన జిల్లా బాలురు జట్టును బుధవారం అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పీఈటీ సంఘ నాయకులు ఎం.వి.రమణ, ఎం.సాంబమూర్తి, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

అంతటా క్రికెట్ ఫీవర్!


జొన్నలపాడు కాలనీలో ప్రొజెక్టర్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న చిన్నారులు, యువకులు

శ్రీకాకుళం న్యూకాలనీ/గార: ముంబై వేదికగా బుధవారం జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌ను జిల్లాలో లక్షలాది మంది క్రికెట్ అభిమానులు, క్రీడా ప్రేమికులు వీక్షించారు. ఇళ్లు, హోటళ్లతో పాటు ఆరుబయట భారీ తెరలు ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు. తమ అభిమాన ఆటగాళ్ల బ్యాటింగ్, బౌలింగ్‌ను వీక్షించి ఆనందం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం బలగ, పాతబస్టాండ్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ భారీ తెరలు ఏర్పాటు చేశారు. మరోవైపు ఈ నెల 19న ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌కు జిల్లా క్రికెట్ సంఘం భారీగా ఏర్పాట్లు చేస్తుంది. శ్రీకాకుళం ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో ఓపెన్ తెరను ఏర్పాటు చేస్తున్నట్టు జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు పీవైఎన్ శాస్త్రి, కార్యదర్శి హసన్‌రాజా షేక్, ఇలియాస్ మహమ్మద్, రవికుమార్, శైలానీ, సంఘ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం ఉదయం క్రీడాకారులతో ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు.

ముగిసిన 'లిప్' శిక్షణ

శ్రీకాకుళం న్యూకాలనీ: లెర్నింగ్ ఇంప్రూమెంట్ ప్రోగ్రాం (లిప్) శిక్షణ ముగిసింది. శ్రీకాకుళం జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డీవైఈవో తిరుమల చైతన్య, ప్రోగ్రాం డిజైనర్ పి.ఉపేంద్రరెడ్డి, డీఈవో కె.వెంకటేశ్వరరావు, సమగ్రశిక్ష ఏపీసీ డాక్టర్ ఆర్.జయప్రకాష్, డీసీఈబీ సెక్రటరీ జి.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.